ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.04.06.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వచ్చే నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతాయని కేంద్ర ప్రభుత్వం ఈ రోజు ప్రకటించింది.
2. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సమీపంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. పలువురు గాయపడ్డారు.
3. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అన్ని రాజకీయ పార్టీలతో కలిసి అభిశంసన తీర్మానం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.
4. 2027లో జనాభా గణనతో పాటు - కులాల గణనను కూడా రెండు దశల్లో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

----------------------

**REV. PARL MONSOON SESSION**

వచ్చే నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతాయని కేంద్ర ప్రభుత్వం ఈ రోజు ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ విషయంపై చర్చించడానికి - పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసిన నేపథ్యంలో - ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి - కిరణ్ రిజిజు ఈ రోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.... పార్లమెంట్ సమావేశాలు ఆగస్టు 12న ముగుస్తాయని చెప్పారు.

**------ బైట్ కిరణ్ రిజుజు ----------**

మన దేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన తర్వాత జరగనున్న మొదటి పార్లమెంటు సమావేశం ఇదే...

**NSD**

----------------------------

**NADDA- CONGRESS**

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ అవహేళన చేశారని - బిజెపి జాతీయ అధ్యక్షుడు జె పి నడ్డా విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని, సాయుధ దళాలకు, 140 కోట్ల మంది భారతీయులకు తీవ్ర అవమానకరమని నడ్డా - సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ - భారత సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి నిదర్శనమని చెబుతూ.. దీనిని ప్రభుత్వం గానీ, ఏ బిజెపి ప్రతినిధి ప్రకటించలేదని, దేశ సాయుధ దళాలే ప్రకటించాయని నడ్డా అన్నారు.

**NSD**

----------------------------

**IPL CRICKET CELEBRATION – STAMPEDE**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సమీపంలో తొక్కిసలాట జరగడంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలి ఐపీఎల్ విజయోత్సవ వేడుకలు విషాదకరంగా మారాయి. ఈ తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. పలువురు గాయపడ్డారు. వేలాది మంది అభిమానులు వివిధ గేట్ల నుండి హడావిడిగా స్టేడియంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. దుర్ఘటనలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. కాగా శాంతి భద్రతల దృష్ట్యా - కర్ణాటక ప్రభుత్వం విధానసౌధ నుండి చిన్నస్వామి స్టేడియం వరకు విజయోత్సవ ర్యాలీని రద్దు చేసింది. నిన్న రాత్రి నుండి సంబరాలు చేసుకుంటున్న జనాన్ని - పోలీసులు నియంత్రిస్తున్నారు.

**NSD**

----------------------------

**PIYUSH- ITALY VISIT**

భారత్, ఇటలీ దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ ఇటలీలో రెండు రోజుల పాటు అధికారిక పర్యటనను ప్రారంభించారు. ఈ పర్యటన సందర్భంగా మంత్రి - రోమ్‌లో జరిగే భారత్-ఇటలీ ఆర్థిక సహకార ఉమ్మడి కమిషన్ 22వ సదస్సుకు ఆ దేశ ఉప ప్రధాన మంత్రి - ఆంటోనియో టజానితో కలిసి అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంగా జరిగే చర్చలు - ద్వైపాక్షిక ఆర్థిక అనుసంధానాన్ని మరింత పటిష్టం చేస్తుందని, వ్యూహాత్మక పారిశ్రామిక భాగస్వామ్యాలు పెంపొందిస్తుందని భావిస్తున్నారు. ప్రధాన పారిశ్రామిక కేంద్రమైన బ్రెస్సియాలో జరిగే భారత్-ఇటలీ అభివృద్ధి ఫోరం ఉన్నత స్థాయి భారత వ్యాపార ప్రతినిధి బృందానికి - గోయల్ నాయకత్వం వహిస్తారు.

**NSD**

----------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------

**REV. RIJIJU IMPEACHMENT**

ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అన్ని రాజకీయ పార్టీలతో కలిసి అభిశంసన తీర్మానం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. కొన్ని నెలల క్రితం ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసం నుండి పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే... ఈ సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం న్యాయవ్యవస్థలోని అవినీతికి సంబంధించిన అంశమని, ఇందులో ఎటువంటి రాజకీయాలకు అవకాశం లేదని అన్నారు.

**BYTE KIRAN RIJIJU**

**NSD**

---------------------------

## GOVT CENSUS

2027లో జనాభా గణనతో పాటు - కులాల గణనను కూడా రెండు దశల్లో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనాభా గణనను 2027 మార్చి 1వ తేదీన ప్రారంభిస్తారు. లద్దాఖ్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి కొన్ని మంచు ప్రాంతాల్లో 2026 అక్టోబర్ 1వ తేదీన జనాభా గణన ప్రారంభిస్తారని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ఈ నెల 16న అధికారిక ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నారు. 2011లో రెండు దశల్లో చివరి సారి జనాభా గణన జరిగింది.

**NSD**

---------------------------

## IMD-WEATHER

అస్సాం, మేఘాలయలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించి, రెడ్ అలర్ట్ జారీ చేసింది. మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్‌లలో రేపటి వరకు ఉరుములు, మెరుపులు, గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. జమ్మూ-కాశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా చండీగఢ్, ఢిల్లీలలో కూడా ఈ రోజు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది. దక్షిణ భారత్ లోని కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమ, కర్ణాటకలో ఈ నెల 8 వరకు ఇలాంటి పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలియజేసింది.

**NSD**

---------------------------

## JAMMU-PM-RAIL LINK

జమ్మూ కాశ్మీర్ లో రైలు అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా నిర్మించిన కాట్రా - శ్రీనగర్ రైలు మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎల్లుండి ప్రారంభిస్తారు. జమ్ములో ఇది ఒక చారిత్రాత్మకమైన ఘట్టం కానుంది. ప్రపంచంలోనే అతి ఎత్తైన రైల్వే వంతెన చేనాబ్ బ్రిడ్జిని కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. కాట్రా స్టేడియంలో బహిరంగ సభను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తారు.

**NSD**

----------------------------

**RBI - MPC**

రెపోరేట్ కోతపై నిర్ణయం తీసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటి సమావేశం ఈరోజు ప్రారంభమైంది. ఆర్బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్ర అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం ప్రకటిస్తారు. కాగా, రెపోరేట్ లో మూడోసారి 25 బేసిస్ పాయింట్లు కోత విధించి రెపోరేట్ ను 5.75 శాతానికి కుదించే అవకాశం ఉందని ఆర్థిక వేత్తలు, పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు.  జూన్ నాటి ఆర్బిఐ ద్రవ్య విధాన కమిటీ విధానంలో భారీగా 50 బేసిస్ పాయింట్లు తగ్గే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ కొత్త నివేదికలో సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఇంతకుముందు నిర్వహించిన 2 ద్రవ్య విధాన సమీక్షా సమావేశాలలో రెపోరేట్ ను 50 బెసిస్ పాయింట్లు తగ్గించగా, దీంతో రెపోరేట్ 6 శాతానికి దిగిన విషయం తెలిసిందే.

**NSD**

----------------------------

**GOVERNOR**

తెలంగాణకు కేటాయించిన 2024 బ్యాచ్ ఐఏఎస్ అధికారులైన ట్రైనీ కలెక్టర్లు ప్రజలతో అనుసంధానమై ఉండాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. ఈరోజు హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో వారితో ఆయన సంభాషించారు. ప్రజలతో అనుసంధైనమై ఉండవలసిన ఆవశ్యకతను, క్షేత్రస్థాయిలో పని చేయవలసిన ప్రాముఖ్యతను గవర్నర్ వారికి స్పష్టం చేశారు.

ప్రజల కష్టాలు తెలుసుకుని సమస్యలను అర్థం చేసుకోవడమే ప్రజా సేవ పరమార్థమని చెప్పారు.

**MSL**

---------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**DIWAKER EP-1 04/06/2025**

**NADDA- CONGRESS**

BJP National President J P Nadda today criticized senior Congress leader Rahul Gandhi for allegedly undermining Operation Sindoor, which was launched after the Pahalgam terror attack. In a social media post, Mr Nadda termed his remarks against Prime Minister Narendra Modi as an unfortunate and grave insult to the Armed Forces and 140 crore Indians. Emphasising that Operation Sindoor is a testament to the bravery, courage, and valour of the Indian Armed Forces, Mr. Nadda said that it was not announced by the government or any BJP spokesperson, but by the country's armed forces.

**<><> Pallavi/ Anand 1733**

**GOVT CENSUS**

Government has decided to conduct Population Census in 2027 in two phases, along with the enumeration of castes. The reference date for the census will be first of March, 2027. In a statement, Union Home Ministry said the reference date for Ladakh and the non-synchronous snow-bound areas of Jammu and Kashmir, Himachal Pradesh and Uttarakhand will be first of October, 2026. The notification for the intent

of conducting Population Census with these reference dates is likely to be published in the official gazette on 16th of this month. The last census was conducted in 2011 in two phases. These were Phase I - House Listing and Phase II - Population Enumeration.

Our correspondent reports that census 2021 was also proposed to be conducted in two phases in a similar manner with phase I during April-September 2020 and second phase in February 2021. All the preparations for the first phase of the Census to be conducted in 2021 were completed. However, the census work was postponed due to the outbreak of COVID-19 pandemic across the country.

## IMD-WEATHER

The India Meteorological Department (IMD) has issued red alert over Assam today due to heavy to extremely heavy rainfall today. The IMD has forecast extremely heavy falls over Meghalaya today. Light to moderate rainfall with thunderstorm, lightning and gusty winds upto 50 kilometers per hour will likely be over Madhya Pradesh, Vidarbha, Chhattisgarh, Bihar, Gangetic West Bengal and Jharkhand till tomorrow. In Northwest India, similar conditions are expected over Jammu-Kashmir, Ladakh, Himachal Pradesh, Uttarakhand, Punjab, Haryana Chandigarh and Delhi today. While, in South India, these conditions will prevail over Coastal Andhra Pradesh, Rayalaseema and Interior Karnataka till the 8th of this month.

The weather agency has forecast heat wave conditions over Odisha tomorrow.

**4.6.25**

## REV. RIJIJU IMPEACHMENT

Government is working on building a consensus among all political parties to initiate the process to bring an impeachment motion against former Delhi High Court judge Justice Yashwant Varma. A large stash of cash was recovered from the official residence of Justice Yashwant Varma in New Delhi a few months back. Talking to media in New Delhi, Parliamentary Affairs Minister Kiren Rijiju said that the impeachment motion against Justice Varma is a matter related to corruption in the judiciary and there is

no scope for any politicking in the matter. He added that the government would like to have a united stand and Parliament as a whole will have to come together to discuss this matter.

Terming the issue as serious, Mr. Rijiju said any discussion on corruption in the judiciary or anywhere has to be taken in the best interest of the nation.

**S/B KIREN RIJIJU**
**https://x.com/ANI/status/1930178747359211762 )**

**4.6.25**

**REV. PARL MONSOON SESSION**

Government today announced the schedule for the Monsoon Session of Parliament beginning 21st of next month. This came in the backdrop of Opposition parties' demand to convene a special session of Parliament to discuss Operation Sindoor. Talking to media in New Delhi, Parliamentary Affairs Minister Kiren Rijiju said the session will conclude on 12th August.
**(S/B KIREN RIJIJU**
**https://x.com/ANI/status/1930178455351758979 )**

This will be the first Parliament Session after the Operation Sindoor which was launched by India after the barbaric Pahalgam terrorist attack in which 25 Indians and one Nepali citizen were killed. In its retaliatory action, the Indian Armed Forces had hit terror sites in Pakistan and Pakistan-Occupied Jammu and Kashmir and killed over 100 terrorists. Goverment had also held two all-party meetings attended by leaders of different political parties after the Pahalgam terror attack.

**<><>Suparna/1532 hrs**

**SHUKLA DP-I**
**04.06.2025**

**PIYUSH- ITALY VISIT**

Union Commerce Minister Piyush Goyal has embarked on a two-day official visit to Italy to further deepen economic cooperation between India and Italy. During the visit, the Minister will co-chair the 22nd Session of the India-Italy Joint Commission for Economic Cooperation with Deputy Prime Minister and Minister of Foreign Affairs and International Cooperation of

Italy Antonio Tajani in Rome. The session will offer both sides an opportunity to assess progress and identify new avenues for collaboration in high-impact areas such as Industry 4.0, agritech, digitalization, energy transition, sustainable mobility, and the India-Middle East-Europe Economic Corridor. These deliberations are expected to further strengthen bilateral economic connectivity and foster strategic industrial partnerships.

Mr Goyal will also lead a high-level Indian business delegation to the India-Italy Growth Forum in Brescia, a major industrial hub. The Forum will bring together key enterprises and stakeholders from both countries to promote investment, build business-to-business linkages, and explore synergies in sectors aligned with innovation and sustainability. The visit reflects the growing political will and converging economic aspirations between India and its European partners. It aims to translate shared leadership vision into durable partnerships that drive inclusive growth, industrial transformation, and global economic resilience.

**<><>PALLAVI/1806**

**DIWAKER** **EP II**
**4.6.25**
**IPL CRICKET CELEBRATION - STAMPEDE**

The celebrations for the first-ever IPL victory of the Royal Challengers Bengaluru (RCB) turned tragic as at least six people were killed following a stampede near the Chinnaswamy Stadium in Bengaluru. Several others have also been injured. The stampede took place when thousands of fans attempted to enter the stadium in a hurry from various gates. The injured have been shifted to a nearby hospital. The government of Karnataka had earlier cancelled the victory parade from Vidhana Soudha to Chinnaswamy Cricket Stadium, citing security reasons. Police have been controlling the celebrating crowds since last night. Huge crowds have also thronged the Vidhana Soudha premises to witness the felicitation program by the government.

**<><><>SUDHINDRA/PHONE/SINGHAL/1753**